## రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

జగిత్యాల, మార్చి 3 : దళితులకు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం డీహెచ్‌పీఎస్ దళిత హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం భూమేశ్వర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. దళిత బంధు కొనసాగించాలన్నారు. వేములవాడ లో నిర్వహించే డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమావేశాలు విజయవంతం చేయాలన్నారు. వేములవాడలో నిర్వహించనున్న ఈ వర్క్ షాప్ దళితుల సమస్యలు పరిష్కరించుకునేందుకు దోహదపడతాయన్నారు. డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మొనుగూరి హనుమంత్, జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాం బాబు, ఎండీ ముక్రం, ప్రవీణ్, నరస య్య, నాగరాజు, లక్ష్మణ్

## స్వామి సేవలో మాజీ మంత్రులు

ఆలయంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్

వెల్గటూర్, మార్చి 3 : మండలంలోని పైడిపల్లిలో విగ్రహ ప్రాణప్రతిష్ఠలో భాగంగా సోమవారం మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా పూజారులు వారికి ఘన స్వాగతం పలికి, సన్మానించారు. మాజీ ఎంపీపీ కమలాకర్, నాయకులు గంగుల నగేశ్, రాంచంద్రం, జగన్, కుమార్, సత్యం, స్వామి, సగన్‌మోహన్‌రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

మల్లాపూర్, మార్చి 3: యువత క్రీడలతో పాటు, అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ డెలిగెట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మినిస్టేడియంలో కొన్ని రోజులు జరుగుతున్న ఎంపీఎల్-3 సీజన్ క్రికెట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. పోటీలో విజేతగా నిలిచిన సామ నైట్ రైడర్స్ జట్టు, రన్నర్‌గా స్టార్ ఈఎన్‌టీ జట్లు నిల్వగా వారికి ట్రోఫితో పాటు నగదు అందజేశారు. మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సత్యంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, క్రీడకారులు పాల్గొన్నారు.

## ఈవోకు వినతి

ఈవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కొడిమ్యాల, మార్చి 3 : మండల కేంద్రంలోని గడికిందవాడలో ఆయుర్వేద దవాఖాన ఎదుట సీసీ రోడ్డు వేయకుండా అడ్డుకుంటున్న మూగల నాగారాణిపై చర్యలు తీసుకోవాలని, కాలనీకి చెందిన దళిత నాయులు పంచాయతీ ఈవో వంశీవర్ధన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు పర్లపల్లి ప్రభుదాస్, డీ నారాయణ, ప్రవీణ్, శేఖర్, ప్రకాశ్, కిరణ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

CHANGE OF NAME

★Reddaveni Pravalika W/o Reddaveni Sudheer Kumar, (Old Name), H.No. 12-7-117/1, Shiva Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name changing as per my Certificates, Garige Pravalika W/o Reddaveni Sudheer Kumar (New Name)
NTK-00000

CHANGE OF NAME

★Kairamkonda Rekha, W/o Kairamkonda (Old Name) Srikanth D/o Myaka Pochaiah, H.No. 7-60/6, Vill & Mdl: Thangallapally, Rajanna Sircilla Dist. My Name was changed to Myaka Neeraja (New Name)
NTK-00000

LOST

నేను మోర సత్యంబాబు @ మోర సత్యనారాయణ, తండ్రి: హనుమయ్య, నివాసం: గోదావరిఖని, మా ఇంటి నుంచి బైక్ మీద బస్టాండ్ (గోదావరిఖని) వెళ్తుండగా తేదీ: 06-02-2025 రోజున నా ఒరిజినల్ భూమి డాక్యుమెంట్ (కోహెడ గండి చెరువు వద్ద సర్వే నెం. 196 లోని 200 చ.గల. భూమి ప్లాట్ నెం. 299, డాక్యుమెంట్ నెం: 333/2000) పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు: 7997662022.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## గుడిసె దగ్ధం

కథలాపూర్, మార్చి 3 : పోతారం గ్రామంలో గొల్లెం హన్మక్కకు చెందిన గుడిసె అగ్నిప్రమాదంలో సోమవారం ఉదయం దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. హన్మక్క పని కోసం బయటకు వెళ్లగా, విద్యుదాఘాతంతో మంటలు చెలరేగి కాలిపోయింది. హన్మక్క తిరిగి ఇంటికి వచ్చేసరికి గుడిసె పూర్తిగా కాలిపోయింది. స్థానికులు మంటలు ఆర్పివేశారు. బాధితురాలికి ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ పులి శిరీష రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, మార్చి 3 : పట్టణానికి చెందిన ఓకినావా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రంగవేణి గార్డెన్స్‌లో జరిగిన మాజీ స్పీకర్ శ్రీపాదరావు మెమోరియల్ తెలంగాణ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కటా, కుమ్మితే విభాగాల్లో 15 వెండి, బంగారు , సిల్వర్ పతకాలు సాధించినట్లు కోచ్ అల్లె రమేశ్ సోమవారం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు టోర్నమెంట్ ఆర్గనైజర్, తెలంగాణ చీఫ్ వసంత్ కుమార్, వేణుగోపాల్, సంపత్, మొండయ్య చేతుల మీదుగా పతకాలను అందజేశారు.

## శాంతియుతంగా జరుపుకోవాలి

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 3 : రంజాన్ మాసాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డీఎస్పీ రఘుచందర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్‌లో ముస్లిం మత పెద్దలు, పీస్ కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు. జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## నిజాయతీని చాటుకున్న రహీం

మెట్‌పల్లి, మార్చి 3: మెట్‌పల్లి పట్టణంలో దొరికిన హ్యాండ్‌బ్యాగును ఓ వ్యక్తి పోలీసుల సమక్షంలో బాధితులకు అందించి తన నిజాయతీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఆత్మనగర్‌కు చెందిన సుందరగిరి అఖిల్‌గౌడ్ -ప్రసన్న అనే దంపతులు తమ చిన్నారిని తీసుకొని ఆసుపత్రి పని కోసం ద్విచక్ర వాహనంపై సోమవారం మెట్‌పల్లి పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో పట్టణంలో ప్రసన్న హ్యాండ్‌బ్యాగు పోగొట్టుకుంది. వెంటనే బాధితులు స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశారు. కాగా, సంబంధిత బ్యాగు మెట్‌పల్లికి చెందిన అబ్దుల్ రహీంకు దొరికింది. అందులో రెండు తులాల బంగారు నగలు, రూ. 50 వేల నగదు ఉండడంతో అతడు స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి విషయాన్ని తెలిపాడు. దీంతో ఎస్సై కిరణ్‌కుమార్ సమక్షంలో బాధితులకు బ్యాగును రహీం అప్పగించాడు.

# పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుంది

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల**

పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, మార్చి 3 : పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని సీ ప్రభాకర్ గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉచితంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లో పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న యువతీ యువకులతో మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, చరిత్రకు సజీవ సాక్ష్యాలని, కళలకు ప్రతి రూపాలన్నారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. గ్రంథాలయంలో కోచింగ్ తీసుకున్న 18 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని నడుపుతున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోసం అవసరమైన పుస్తకాలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను గ్రంథాలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. గ్రంథాలయ కమిటీ గౌరవాధ్యక్షుడు చెన్న విశ్వనాథం, అధ్యక్షుడు రాస భూమయ్య, ఉపాధ్యక్షుడు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి గోడికే రాజు, సీపీఐ పట్టణ కార్యదర్శి రాధ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 'పది'లో ఉత్తమ మార్కులు సాధించాలి

సారంగాపూర్, మార్చి 3: రానున్న పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలని జిల్లా విద్యాధికారి రాము సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీర్‌పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారులు కిశోర్, నాగభూషనం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

కొడిమ్యాల, మార్చి 3 : రానున్న రోజుల్లో ఎండ తీవ్రతపై వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎండ వేడికి ప్రజలకు వైద్యం అందించడానికి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తిప్పాయిపల్లి, నమిలకొండ గ్రామాల్లో ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమెజేస్ అధికారి శ్రీనివాస్, వైద్యాధికారి పరమేశ్వరి, నరేశ్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారి సస్పెన్షన్

జగిత్యాల టౌన్, మార్చి 3 : జిల్లాలో యూరియా సరఫరా సరిగా లేనందున బాధ్యులైన జిల్లా వ్యవసాయాధికారి రాం చందర్, డీఏవో కార్యాలయం టెక్నికల్ ఏవో శ్రీ నివాస్‌ను సోమవారం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. నిర్మల్ ఏడీఏ భాస్కర్‌కు జిల్లా వ్యవసాయాధికారిగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ స్టేట్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ గోపి ఉత్తర్వులు జారీ చేశారు. భాస్కర్ జగిత్యాల జిల్లా వ్యవసాయాధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

రాయికల్, మార్చి 3 : బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, మండల, పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి సూచించారు. మండలంలోని మూటపెల్లి గ్రామ బీఆర్ఎస్ సమన్వయ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్, పూదరి వేణు, ప్రధాన కార్యదర్శిగా సండ అంజయ్య, యువజన విభాగం అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు, ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేశ్, సురకంటి రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగరి లక్ష్మీనర్సయ్యను నియమించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. మండల సమన్వయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు, కంటె గంగారాం, నాయకులు ప్రశాంత్ రావు, పవన్, ఆరె బుచ్చన్న, నాగరాజు, సురేశ్, గుండ నాగరాజు, కృష్ణ, షకీల్, రాజేశ్, అజయ్, వంశీ, రఘు, మక్సూద్, వినిత్ పాల్గొన్నారు.

## పసుపు ధర @ రూ.11,211

మెట్‌పల్లి, మార్చి 3 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో పసుపు క్రయ విక్రయాలు మహాశివరాత్రి సెలవులు ఏడు రోజుల తర్వాత సోమవారం పునఃప్రారంభమైనవి. పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 11,211 కనిష్టంగా రూ.5,553 ధర పలికింది. అదే విధంగా పసుపు మండ (గోళ)కు గరిష్టంగా రూ.9,511 కనిష్టంగా రూ. 5,116 చూర రకానికి క్వింటాల్‌కు గరిష్టంగా రూ.9,395, కనిష్టంగా రూ. 5,005 ధర పలికింది. ఈ ఒక్క రోజు1519 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగింది. ఇప్పటి వరకు మార్కెట్‌లో 9462 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

సారంగాపూర్, మార్చి 3: మండలంలోని లక్ష్మీదేవిపల్లి, పెంబట్ల, రంగపేట, నాగునూర్ గ్రామాల్లో సోమవారం డీఆర్డీవో రఘువరణ్ పర్యటించి, ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. లక్ష్మీదేవిపల్లి గ్రామ శివారుల్లోని అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కాంటూర్ కందకాల పనులు పరిశీలించి, కొలతల వివరాలు తెలుసుకున్నారు, గోట్ షెడ్డు నిర్మాణ పనులు, పెంబట్ల, రంగపేటలో ఫౌల్ట్రీ ఫాం నిర్మాణ పనులు, పండ్ల తోటలను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఉపాధిహామీలో చేపడుతున్న పనులను మార్చి 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఏపీవో శ్రీలత, టీఏ శివ, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టేంట్లు, కూలీలు పాల్గొన్నారు.

## 'ప్రతిభ'కు సన్మానం

మెట్‌పల్లి, మార్చి 3 : ఇటీవల సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మంగిళిపెల్లి ప్రతిభను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువాతో సన్మానించి అభినందలు తెలిపారు. ఉత్తమ లక్ష్యంతో ముందుకు వెళ్తే.. తప్పకుండా సత్ఫలితాలు సాధిస్తారని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ వెంకయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేందర్, అధ్యాపకులు మనోజ్‌కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య పాల్గొన్నారు.

## పెగడపల్లి-మద్దులపల్లి డబుల్ రోడ్డు పనులు పూర్తి

పెగడపల్లి, మార్చి 3: మండల కేంద్రం నుంచి మద్దులపల్లి వరకు చేపడుతున్న బీటీ డబుల్ రోడ్డు పనులు పూర్తయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పెగడపల్లి నుంచి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు గాను సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.20 కోట్లు మంజూరు చేసి, పనులు ప్రారంభించారు. గత ఆరు నెలల క్రితమే మద్దులపల్లి నుంచి ఆరవల్లి వరకు రోడ్డు పనులు పూర్తి కాగా, గత మూడు రోజులుగా పెగడపల్లి-మద్దులపల్లి రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ చేపడుతున్నాడు. సోమవారం రాత్రి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కావడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పెగడపల్లిలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

పెగడపల్లి, మార్చి 3 : మండల కేంద్రంతో పాటు మండలంలోని మద్దులపల్లి, బతికపల్లి గ్రామాల్లో పలు ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ సోమవారం తనిఖీ చేశారు. మండలంలో యూరియాకు ఎక్కడా ఇబ్బంది లేదని, వరి పంటలు చివరి దశకు చేరుకుంటున్నందున ఇక రబీ సీజన్‌కు సంబంధించి యూరియా అవసరాలు తక్కువైనట్లు ఏవో వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ తనిఖీ అధికారి షఫీద్ ఉన్నారు.

## నూతన నియామకం

మెట్‌పల్లి,మార్చి3 : మెట్‌పల్లి పట్టణ డెకరేషన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊరే రాజారాం, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే సదక్, ప్రధాన కార్యదర్శిగా గుంటుక చిన్నయ్య, సంయుక్త కార్యదర్శిగా బారాడి శ్రావణ్, కోశాధికారిగా కట్టెకోల మహేందర్, ప్రచార కార్యదర్శిగా విజయ్, కార్యవర్గసభ్యులుగా ప్రణయ్, సలీం, జాకీర్, మణిదీప్, నరేశ్, మధు నియమితులయ్యారు. నూతన కార్యవర్గాన్ని యూనియన్ సభ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

జగిత్యాల రూరల్, మార్చి 3 : కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని జగిత్యాల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అయిల్నేని ఆనందరావు అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. రైతు భరోష రూ.12 వేలు కొంతమందికి మాత్రమే వచ్చాయని ఆరోపించారు. గృహజ్యోతి పథకం కింద సబ్సిడీ అందరికి అందడం లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు పడిగెల గంగారెడ్డి, బుర్ర ప్రవీణ్ గౌడ్, హరీశ్, మల్లేశం గౌడ్, రొండి రాజనర్సయ్య, రాజిరెడ్డి, గడ్డం గంగారెడ్డి, తిరుపతి, ప్రభాకర్ లచ్చం పాల్గొన్నారు.

## ఆస్తి విషయంలో అన్న,వదినపై గొడ్డలితో దాడి

కథలాపూర్, మార్చి 3 : మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో ఆస్తి విషయంలో అన్న, వదినపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. యాగండ్ల చిన్నరాజు, యాగండ్ల పెద్దరాజం ఇద్దరు అన్నదమ్ములు. ఇల్లు విషయంలో ఇద్దరి మధ్య కొన్ని రోజులుగా వివాదాలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఇదే విషయంలో గొడవ జరుగగా.. చిన్నరాజు కోపోద్రిక్తుడై పెద్దరాజంపై గొడ్డలితో దాడికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న పెద్దరాజం భార్య లక్ష్మి అడ్డుకునే క్రమంలో ఆమె వీపులో చిన్నరాజం గొడ్డలితో దాడి చేయగా, తీవ్ర గాయాలయ్యాయి. పెద్దరాజంకు స్వల్ప గాయాలు కాగా, చికిత్స కోసం కోరుట్లలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. లక్ష్మి పరిస్థితి విషయంగా ఉండడంతో కరీంనగర్‌కు తరలించారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

జగిత్యాల, మార్చి 3 : జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి 25 వరకు పరీక్షలు ఉన్నందున ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు పరీక్షా హాల్లో తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మెట్‌పల్లి, మార్చి 3 : పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక డీఎస్పీ రాములు మాట్లాడుతూ, సైబర్ మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని, ఇన్‌స్టాగామ్‌లో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు అనవసరంగా పెట్టొద్దని సూచించారు. ఫొటో మార్పింగ్ చేసి బ్లాక్‌మేయిల్ చేయడం, అప్పు అడుగుతున్నట్లు తమ మిత్రులకు సందేశాలు పంపుతారని అలాంటప్పుడు అప్రమత్తమై సైబర్ నేరగాళ్ల పని అని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఆర్ఎస్ఐ కృష్ణ మాట్లాడుతూ, అనుమానితులు ఫోన్ చేసినా, వాట్సాప్‌లో మెసేజ్‌లు వచ్చినా వెంటనే పోలీసులకు తెలుపాలని విద్యార్థులకు సూచించారు. సీఐ నిరంజన్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కేవీ సంతోష్, వైస్‌ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

## 'విద్యుత్ ప్రజావాణి'తో సమస్యలు పరిష్కారం

**జిల్లా విద్యుత్ సూపరింటెండింగ్ సాలియా నాయక్**

జగిత్యాల, మార్చి 3 : విద్యుత్ వినియోగదారులందరికీ మరింత చేరువై వారికి వినూత్న సేవలు అందిస్తున్నామని, దీనిలో భాగంగా విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టామని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజి నీర్ సాలియా నాయక్ స్పష్టం చేశారు. వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కరించడానికి అన్ని సర్కిల్, డివిజన్, సెక్షన్ ఆఫీసుల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు విద్యుత్ ప్రజావాణిలో 582 ఫిర్యాదులు రాగా, 523 పరిష్కరించామని తెలిపారు. విద్యుత్ ప్రజావాణి వినియోగదారులకు మరింత చేరువలో అయ్యి వారితో మమేకమై ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని వివరించారు.

## లయన్స్‌క్లబ్ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

మల్లాపూర్, మార్చి 3 : మండలకేంద్రంలోని శ్రీ వాసవీమాత ఆలయంలో స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తోట రాజారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మరిన్ని సేవలను అందిస్తామన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు 86 మంది రోగులకు పరీక్షలు చేసి, 48 మంది రోగులను కంటి వైద్య శస్త్ర చికిత్స కోసం ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, కార్యదర్శి సుతారి రాజేందర్, కొశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, సంజీవ్ పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లిటౌన్, మార్చి 3: అనుమతి లేని లే-అవుట్లలోని ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఈ నెల 31 వరకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించిందని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. 2020 సంవత్సరంలో రూ. వెయ్యి చెల్లించి ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న పట్టణ పరిధిలోని ప్లాట్ల యజమానులకు ఈ అవకాశం వర్తించనుందన్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించే వారికి 25 శాతం రాయితీ వర్తించనుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రెండు రోజులు భగీరథ నీటి సరఫరా నిలిపివేత

మెట్‌పల్లిటౌన్, మార్చి 3: మెట్‌పల్లి పట్టణానికి రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట వద్ద మిషన్ భగీరథ ప